Marking Scheme for Telugu. ( A.P. Code 107 )

Sample Question Paper 2024 -- 25

Class XII. Marks :- 80

Telugu. Time :- 3 hours

---

సూచనలు

1 విద్యార్థి సమాధానమును గ్రాంథిక భాషలో గాని వ్యవహారిక భాషలో గాని వ్రాయవచ్చును సమాధానమునకు కేటాయించిన మార్కులలో అక్షరము దోషములు ఎన్ని ఉన్నను 1/8 మార్కులు మాత్రమే తగ్గించాలి.

2. ఒకే దోషము పునరావృత్తమైనచో దానిని ఒక దోషముగానే పరిగణించాలి

3. మూల్యాంకనం విద్యార్థులను ప్రోత్సహించే విధంగా సాగాలి. అయితే విద్యా ప్రమాణాలు కాపాడటం కూడా మూల్యాంకన కర్తల విధి అని గ్రహించాలి.

## భాగం -- ఎ ( PART - A )

1 ఇచ్చిన గద్యాంశములను చదివి ఒక దానికి క్రింద ఇచ్చిన నాలుగు జవాబులులో సరైన జవాబును ఎన్నుకొని రాయండి. 6×1=6 సరైన జవాబుకు పూర్తి మార్కులు

జవాబులు.

A )

I ) B ) కాకి, కాకి పిల్ల

ii ) D ) చుక్కపొద్దున వేళ

iii ) A ) శ్రామికుడు

iv ) B ) జలపాతం

v ) A ) ఒక రైతు దీనావస్థను

vi ) C ) ఎద్దు పుండు కాకికి ముద్దు

B)

i ) A ) . పాత విషయాలు కొత్త అర్థంతో చెప్పడం

ii ) C ) . కబీర్ సూక్తులు , బుద్ధుని జీవితచరిత్ర.

iii ) A ) . తిలక్

iv ) D ) . బాల్య అనుభవాలు , అవమానాలు , తిరస్కారాలు

v ) C ) నిమ్నజాతుల ఉద్ధరణ

vi ) D ) . అంగీకారం

2. ఇచ్చిన గద్యాంశములను చదివి ఒక దానికి క్రింద ఇచ్చిన నాలుగు జవాబులులో సరైన జవాబును ఎన్నుకొని రాయండి. 6×1=6 సరైన జవాబుకు పూర్తి మార్కులు

జవాబులు.

A )

i ) A ) అణచివేయు

ii ) D ) కమ్యూనిస్టులు

iii ) B ) 1905

iv ) B ) గొడ్డలిపెట్టు

v ) B ) గ్రంథాలయ స్థాపన

vi ) C ) 1904 .

B )

i ) B ) దైవానికి నమస్కరించి వచ్చింది.

ii ) A ) ఎవరిలోనూ ఏకాగ్రత గమనించలేదు కాబట్టి

iii ) B ) ఆమె ఏకాగ్రత మూలాన.

iv ) D ) ఏకాగ్రతతో గల మర్మాన్ని తెలియజేయడం కోసం

v ) C ) కేవలం భాగవంతునిపై దృష్టి సారించి మమేకం కావాలి.

vi ) C ) దేవాలయంలో గడపవలసిన విధానాన్ని తెలిపినందుకు .

<u>భాగము - బి ( PART - B )</u>

3. ఛందస్సు కు చెందిన ప్రశ్నలలో 6 ప్రశ్నలకు సరైన జవాబు రాయాలి .6×1=6

జవాబులు .

i ) B ) 11

ii ) B ) ఆటవెలది.

iii ) B ) స, భ, ర, న, మ, య, వ

iv ) B ) ఆ, ఇ

v ) B ) ఉపజాతి

vi ) A ) శార్దూలం.

vii ) C ) భగణం

4. అలంకారములకు చెందిన ప్రశ్నలలో 6 ప్రశ్నలకు సరైన జవాబులు రాయాలి. 6×1=6 Marks

జవాబులు .

i ) A ) ఒక పదానికి అనేకార్థాలు ఉంటాయి.

ii ) A ) ఉత్ప్రేక్ష

iii ) A ) అర్థాంతరన్యాసాలంకారం

iv ) A ) ఉపమానం

v ) B ) ఉపమాన , ఉపమేయములకు అభేదము చెప్పుట .

vi ) C ) అతిశయోక్తి

vii ) B ) పల్లవి నాట్యం .

## భాగం -- సి( PART -C )

5. ఆంగ్ల గద్యాంశమును తెలుగులోనికి అనువదించుట 5 marks

అర్థవంతమైన సరైన అనువాదమునకు పూర్తి మార్కులు ఇవ్వవలెను

జవాబు

ఇక్కడ ఒక రెల్లు మరియు ఓక్ చెట్టు గురించి ఒక కథ ఉంది, ఇది బలం మీద ఆధారపడకూడదని చెబుతుంది. ఒక రెల్లు, ఓక్ చెట్టుతో వాగ్వాదానికి దిగింది. ఓక్ చెట్టు తన సొంత బలం గురించి ప్రగల్బాలు పలుకుతుంది, బలమైన గాలికి వ్యతిరేకంగా కూడా నిలబడగలదని పేర్కొంది. దీనితో తృప్తి చెందలేదు, చిన్నపాటి గాలికి కూడా ఊగిన రెల్లు వారమని విమర్శించింది. అప్పుడే, గాలి చాలా భీకరంగా వీచడం ప్రారంభించింది, ఓక్ చెట్టు వేరుచేయబడింది మరియు పడగొట్టబడింది, అయితే రెల్లు వంగి ఉంది, కానీ క్షేమంగా ఉంది

6. ఇచ్చిన నాలుగింటిలో ఒకదానికి రెండు వందల పదాలకు మించని వ్యాసం రాయాలి. 1×6= 6

ఉపోద్ఘాతం, వ్యాసం ఎత్తుగడలో చూపిన ప్రతిభకు 1 మార్కు .

విషయ విశ్లేషణలో భాగంగా విషయ ప్రాధాన్యత మరియు పరిజ్ఞానం విషయ పరిశీలన మీద దృష్టి పెట్టినచో 4 మార్కులు

జాతీయాలు సామెతలు సూక్తులు అవసరాన్ని బట్టి ఉపయోగించి మరియు ప్రతిభతో కూడిన ముగింపు ఇచ్చినచో 1 మార్క్..

అక్షర దోషాలు లేని సంపూర్ణమైన జవాబుకు పూర్తి మార్కులు ఇవ్వవలెను.

## భాగము -- డి( PART-D)

7. ఇచ్చిన వాక్యాలలో ఒకదానికి అర్థ సందర్భాన్ని భావాన్ని రాయండి. 1×4=4

మూల్యాంకన విభజన ( గద్యభాగము )

1 కవి/రచయిత పరిచయం:- పాఠం పేరు, రచయిత పేరు, గ్రహింపబడిన గ్రంథం రాసినచో 1 మార్క్

2. సందర్భం:- సరైన సందర్భం ఎవరెవరితో అన్నారు అనే విషయాన్ని వివరిస్తే 2 మార్కులు

3. భావం:- ఇచ్చిన వాక్యానికి సరైన భావార్థం రాస్తే 1 మార్క్

అర్థవంతమైన సంపూర్ణమైన జవాబునకు పూర్తి మార్కులు

8. ఇచ్చిన ప్రశ్నలలో 2 ప్రశలకు జవాబులు రాయాలి. 2×5=10

i . వేమన నీతులను వివరించండి?

జవాబు

వేమన చెప్పిన నీతులు వేమన పేరును, తెలుగుదేశంలో ఆచంద్రార్క స్థాయిగా నిలిపాయి. నీతులు ఈ లోకంలో ఇతరులకు, తనకు, సౌఖ్యాన్ని కలిగిస్తాయి. వేమన చెప్పిన నీతులు స్వార్థములు, పరార్థములు అని రెండు విధాలుగా ఉన్నాయి. వేమన చెప్పిన నీతులకు ఆయన అనుభవమే మూలము. వేమన మంచి చెడ్డలను రెంటినీ చేసి, దానిలోని తత్వమును బాగా గ్రహించి, ఇతరులకు బోధించిన వాడు .cఅందువల్లనే సామాన్య నీతి గ్రంథాలలో లేని తీవ్రత వేమన నీతి పద్యాలలో ఉంది.

దానము ఇవ్వడానికి పాత్రము: వేమన దానము ఇవ్వడానికి పేదరికమే ముఖ్యమైనది,అని చెప్పాడు. దానము ఇవ్వడానికి నిర్ణయించేటప్పుడు కులము జాతి గుణము మొదలైనవి చూడవలసిన అవసరం లేదనీ ,పేదరికం మాత్రమే ముఖ్యమని వేమన నీతి .

అహింసా వ్రతము పాటించడం: వేమనకు అహింసా వ్రతంపై, ప్రీతి ఎక్కువ. జీవిని జీవి చంపితే అది శివుడిని చంపినట్లే అనీ ,నిజము తెలుసుకుంటే జీవి శివుడే అనీ, వేమన చక్కగా అహింస నీతిని బోధించాడు. వేమనకు హింస ఇష్టం కాదు .వేమనకు, శత్రువును హింసించడం కూడా ఇష్టం లేదు .

చంపడానికి యోగ్యుడైన శత్రువు తన చేతికి చిక్కినా, అతనికి కీడు చేయరాదని అతనికి మేలు చేసి పొమ్మనాలనీ వేమన చెప్పాడు.

శౌర్య ప్రదర్శన: శౌర్యాన్ని తనకంటే బలవంతులపై చూపించడం అవివేకమని వేమన చెప్పాడు. తన బలాన్ని ఇతరుల బలాన్ని సరిగా గుర్తించకుండా, పట్టుదలతో ఎదుటివారిని ఎదిరించడం మంచిది కాదని వేమన చెప్పాడు.

ప్రపంచంలో ధన ప్రాధాన్యము: కులము, గోత్రము,విద్య ఉన్నవారు కూడా,ధనం ఉన్నవారికి బానిసలని వేమన సత్యాన్ని చెప్పాడు.

ఈ విధంగా వేమన అనేక నీతులను చెప్పాడు

ii. తెలుగులో వచ్చిన జాతీయోద్యమ కవిత్వాన్ని వివరించండి?

జవాబు ) బిపిన్ చంద్రపాల్ వందేమాతర ఉద్యమ ప్రచారానికి ఆంధ్రదేశానికి వచ్చినప్పుడు చిలకమర్తి లక్ష్మీనరసింహం గారు భరత ఖండాన్ని పాడియావు తో పోలుస్తూ, చక్కని పద్యం చెప్పారు. చిలకమర్తి వారే ప్రభుత్వం విధించిన పన్నులను గూర్చి పద్యం చెప్పారు. భానుమూర్తి గారు బ్రెయిన్ సిద్ధాంతం గురించి రాశారు. వందేమాతరం ఉద్యమంలో జరిగిన స్వదేశీ ఉద్యమం యొక్క ప్రేరణతో భాను మూర్తి గారు దేశంలో వాడుకునే వస్తువులు అన్ని దేశాల నుండి ఎగుమతి కావడాన్ని ఆక్షేపిస్తూ పద్యం చెప్పారు.

గరిమెళ్ళ వారు వందేమాతరం ఉద్యమం దశలో భారతమాత భావాన్ని, స్వరాజ్య నినాదాన్ని పాటగా రాశారు. గాంధీజీని మించిన సామ్యవాది లేడని చుక్కబొట్ల సత్యనారాయణ మూర్తి గేయం రాశాడు.

సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించే వరకు భారతమాత పుత్రులు నిద్రపోరాదని బలిజేపల్లి చైతన్య గీతికను ఆలపించారు.

గరిమెళ్ళ సత్యనారాయణ గారు మాకొద్దీ తెల్ల దొరతనము అనే పాటను రాశారు. గరిమెళ్ళతో జాతీయ కవిత్వం రాసిన అనేకమంది కవులు ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. వారు లాఠీ దెబ్బలు తిని, జైళ్లకు వెళ్లారు, ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పుడు కవులు ఎన్నో గేయాలు రాశారు, గాంధీ హత్య జరిగినప్పుడు కవులు ఎలిజిలు అనగా విచార గీతాలు రాశారు, గాంధీ చరిత్రను కావ్యాలుగా దండకాలుగా రాశారు ,ఈ విధంగా తెలుగులో జాతీయోద్యమ కవిత్వం వర్ధిల్లింది,

iii. చాటు పద్యాలలో ప్రజాజీవనాన్ని వివరించండి?

జ ) చాటు పద్యాల్లో ప్రజా జీవనాన్ని అధికంగా చిత్రించిన మొనగాడు, "శ్రీనాథుడు " శ్రీనాథుడు ప్రౌఢ దేవరాయలను దర్శించడానికి కర్ణాటక రాజ్యానికి వెళ్ళాడు.

అక్కడ శ్రీనాథునికి రాజదర్శనం చాలా ఆలస్యంగా లభించింది. ఆ సందర్భంలో శ్రీనాథుడు కర్ణాటక రాజ్యలక్ష్మిని ఇలా ప్రార్థించాడు. " ఓ తల్లి కన్నడ రాజ్యలక్ష్మి నేను కొల్లాయి ధరించాను. చీరను తలపాగాగా చుట్టుకున్నాను. కూర్పాసనమును తొడుగుకున్నాను. వెల్లుల్లిని, తెలగపిండిని వితంతువు వడ్డింపగా తిన్నాను.మజ్జిగ లేక గంజి తాగాను. పదార్థాల రుచులు బాగా లేవని నిందించాను." అని ఆ రోజులలో కర్ణాటక దేశీయులు వేషంతో పాటు ఆనాటి భోజన విశేషాలు కూడా శ్రీనాథుడు తన ఈ చాటుపద్యంలో తెలిపాడు

శ్రీనాథుడు పలనాడు వెళ్ళినప్పుడు అక్కడ జొన్న కలి, జొన్న గంజి, జొన్నన్నము, జొన్నపిసలు తప్ప సన్నన్నను సన్ను యని పలనాటి విశేషాలు స్పష్టంగా వివరించాడు. పలనాటికి రంభ వెళ్ళినా ఏకులే వడుకుతుందని, మన్మథుడు వెళ్లినా జొన్నకూడే తినక తప్పదని, శ్రీనాథుడు ఆనాటి పలనాటి జీవనాన్ని చమత్కారంగా చాటువులలో చిత్రించాడు.

శ్రీనాథుడు సామాన్య గ్రామ పురోహితుని ఇంటి స్థితిని ఒక చాటుపద్యంలో ఇలా చెప్పాడు. పురోహితులకు దోసెడు కొంప ఆ కొంపలో పశువుల తొక్కిడి, ఉంటుందట. ఆ ఇంటిలో మంచము దూడ కొద్దిగా పాసిపోయిన అన్నము, చిన్నపిల్లల శౌచము, విస్తరాకులు, మాసిన కొండలు ఉంటాయని శ్రీనాథుడు తన చాటువులో ఏకరవు పెట్టాడు.

శ్రీనాథుడు తన అవసర దశలో చెప్పిన "కవిరాజు కంఠంబు" అనే సీస పద్యములో ఆనాటి ప్రజా జీవన రేఖ కనపడుతుంది. చేతికి వెదురు గొడియ తగిలించడం, నల్లగుండు భుజం మీద ఎక్కించడం, వంటి శిక్షలు ఆనాడు నిర్బంధితులకు ఉండేవని ఆ చాటువు వల్ల తెలుస్తుంది.

ఈ విధంగా చాటువుల్లో ప్రజాజీవనం చిత్రించబడింది.

9. ఇచ్చిన పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యం రాయాలి 1×6= 6

మూల్యాంకనము :-

అన్వయ క్రమం పదవిభజన 1 మార్కు .

ప్రతి పదానికి అర్థం సరిగా వ్రాస్తే 4 మార్కులు .

పద్యానికి తగిన తాత్పర్యం రాస్తే 1మార్కు.

అక్షరదోషాలు లేని సంపూర్ణ మైన జవాబునకు పూర్తి మార్కులు.

10 కింది వానిలో ఒకదానికి అర్థ సందర్భాన్ని భావాన్ని రాయండి. 1×4=4

మూల్యాంకనం

1 కవి పరిచయం:- పాఠం పేరు, రచయిత పేరు, గ్రహింపబడిన గ్రంథం రాసినచో 1 మార్క్

2. సందర్భం:- సరైన సందర్భం ఎవరెవరితో అన్నారు అనే విషయాన్ని వివరిస్తే 2 మార్కులు

3. భావం:- ఇచ్చిన వాక్యానికి సరైన భావార్థం రాస్తే 1 మార్క్

అర్థవంతమైన సంపూర్ణమైన జవాబునకు పూర్తి మార్కులు

11. కింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. 1×5=5

i ) సీత తన సందేశాన్ని హనుమతో ఏమని వివరించింది?

జ ) సీత సందేశం : " ఓ వాయుపుత్ర పుణ్యాత్మ నా మనసులో ఎప్పుడూ శ్రీరాముని పాదములే విడవకుండా ఉంటాయి అని రామునికి చెప్పు. రావణుడు వచ్చి గర్వంతో ఎన్ని కఠినమైన మాటలు మాట్లాడాడు అవి కూడా నీవు చెవులారా విన్నావు. రాముడికి నాపై దయ కలిగినట్లు విన్నవించు.

ఓ హనుమ చాలా దీనమైన స్థితిలో ఎన్నో బాధలు అనుభవిస్తూ, రాక్షస స్త్రీల మధ్య కఠినమైనటువంటి జీవితాన్ని గడుపుతూ, రామనామాన్ని జపిస్తూ, జీవిస్తూ ఉన్నాను. ఉపవాసంతో నిద్రమాని నేలపై పరుండి ఈ లంకా నగరంలో శ్రీరాముని గురించి తపస్సు చేస్తున్నాను. దయతో రాముడికి విన్నవించు.

సాహస వీరుడు అయిన ఓ హనుమా! లక్ష్మణునకు కూడా నా సందేశాన్ని విన్నవించు. రాముని తండ్రి లాగా నన్ను తలిలా భావించే గుణవంతుడు లక్ష్మణుడు .అటువంటి లక్షణుని తెలివి తక్కువతో అనరాన్ని కఠినమైన మాటలు మాట్లాడాను. ఆ మాటలు నన్ను ఎంతగానో బాధిస్తున్నాయి .నేను ఆ పాప ఫలాన్ని అనుభవించానని వివరించు.

హనుమ నీతో నన్ను తీసుకువెళ్లి రాముని వద్దకు చేర్చా చేరుస్తానని అన్నావు. అది ఏమాత్రం రామునికి కీర్తి కాదు రావణునని కంటే రాముడే పెద్ద దొంగ అని ప్రజలు నిందిస్తారు. నేను రాముని తప్ప పరులను తాకను నన్ను అపహరించవచ్చిన ఆ రావణాసురుడిని యుద్ధంలో చంపకుండా నీ వద్దకు వెళ్లడం ఇది రాజులకు తగదు. ముల్లోకాల్లో మహావీరుడైన రాముడు తన భార్యని మోసంతో తెచ్చిన రావణుణ్ణి యుద్ధంలో చంపి నన్ను తీసుకువెళ్తేనే రామునికి ధర్మము ,అదే న్యాయము. పగ తీర్చుకోకుండా నీతో రావడం ఎంత మాత్రమూ తగిన పని కాదు .కాబట్టి నువ్వు రాముడికి ఈ విషయాలన్నీ వివరించి వేగంగా నన్ను లంక నుండి తీసుకు వెళ్ళమని తెలియజేయి." అని సీత హనుమకు తన సందేశాన్ని వివరించింది.

ii ) మనిషిలో ఏ విధంగా చైతన్యం వస్తుందని అద్దేపల్లి చెప్పాడు?

జ ) మనిషి ప్రపంచీకరణ విష బీజ ప్రభావాలకు ఎదురొడ్డి నిలవాలి తూర్పు మీద

పడమటి నీడ పడకుండా చూసుకోవాలి. బహుళ జాతి జనులతో వ్యాపార సంబంధాలు తగ్గించుకొని స్వదేశీ వస్తువులను కొని స్వదేశీ హస్త కళలను ఆదరించాలి.

ప్రపంచ వ్యాపారం వైకుంఠపాళీ వంటిది ఈ వ్యాపారంలో మన దేశం నష్టపోకుండా చూసుకోవాలి. భారతదేశ ప్రజలు తమలో తాము అనుబంధాలను పెంచుకోవాలి లేకపోతే మన అనుబంధాలు విమానాల రెక్కల నుండి జారీ సముద్రంలో కలిసిపోతాయి మన అనుభవాలను మన దేశ పరిశ్రమలను ప్రోత్సహించుకోవాలి. లేకపోతే మన అనుభవాలు యంత్రాల అద్దాల ముందు తమ బట్టతలలను దువ్వుకోవలసి వస్తుంది.

ఈ మధ్యనే స్వాతంత్రం తెచ్చుకున్న మన భారతదేశం పసిపాప వంటిది. స్వదేశీ వర్తకాన్ని మనం ప్రోత్సహించుకోవాలి. లేకపోతే మన జీవితం అనే పసిపాప దేశం మార్కెట్టులో తల్లిదండ్రుల నుండి తప్పిపోతుంది.

ఇప్పుడు మన మనసులోని మట్టితనం మేల్కొనే సమయం వచ్చింది. మనం మన స్వదేశీ పరిశ్రమలను ప్రోత్సహించుకుంటే, తప్పకుండా ప్రపంచీకరణ విషబీజ ప్రభావం చల్లారుతుంది. మన అమ్మతనం ముందు అమ్మకంతనం ఓడిపోతుంది.

మన శ్రమతో మన దారిలోని ముళ్ళను, రాళ్లను మనమే తొలగించుకొని, కొత్త దారి ఏర్పరచుకోవాలి. అప్పుడు మన దేశం సగర్వంగా తల ఎత్తి ప్రపంచ దేశాల ముందు నిలబడుతుంది. మన దేశం ఆకాశం అంతా ఎత్తుకు ఎదుగుతుంది. మన దేశం చేయిచాస్తే సూర్యబింబం వచ్చి మన అరచేతిలో నిలబడుతుంది.

మన శ్రమతో మన దారిలోని అడ్డంకులను మనమే తొలగించుకుంటూ, పోతే మన గమ్యానికి చేరుతాము .అప్పుడు దారిమోచిన గమ్యం శరీరంపై శిరస్సులా మనకు కనిపిస్తుంది. దేశమే ఒక జెండాలా మన గుప్పెట్లో నిలుస్తుంది . అప్పుడే మనిషిలో చైతన్యం వస్తుందని అద్దేపల్లి చెప్పారు.

12 ) కింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. 1×6=6

i ) ' గవేషణ' నాటిక ద్వారా ' శ్రీ శ్రీ ' సమాజంలో ఆశించిన మార్పు తెలపండి ?

జవాబు :- గవేషణ నాటకంలో మృత్యు లోకంలో జరిగిన పొరపాటు వల్ల ఇంకా 5 ఏళ్ళు ఆయుర్దాయం ఉండగానే భూలోకంలోని మానవుడి ఆత్మను మృత్యుదూతలు తీసుకువెళ్లి, మృత్యులోకం న్యాయాధికారి ముందు పెడతారు. ఆ మానవుడు ధర్మదేవతతో వాదించి, తిరిగి మానవదేహంలో ప్రవేశిస్తాడు.

ఈనాటిక ద్వారా శ్రీ . శ్రీ మన సమాజంలో ఆశించిన మార్పులను పరిశీలిద్దాం.

శ్రీ శ్రీ ఆశించిన సమాజంలో మార్పులు.

సమాజంలో అవినీతి లంచగొండితనం అధికారుల నిర్లక్ష్యం పెరిగింది న్యాయాధికారులు గుడ్డి వాళ్ళ మారి అన్యాయపు అధికారుల మాటలకు లొంగిపోవడం జరుగుతుంది సమాజంలో జరిగే అన్యాయాన్ని ఎదిరించి నిలిచి అధికారులను ప్రశ్నించి నాటకంలో మానవుడిలా విజయం సాధించాలని శ్రీ శ్రీ ఆశించాడు

నాటికలో మానవుడు తాను బ్రతికే ఉన్నాననీ, తాను తప్పు ఏమీ చేయలేదననీ తన్ను న్యాయాధికారి దగ్గరకు తీసుకెళ్తే, అతడినే అడుగుతానని మృత్యు దూతలతో వాదించి, వారిని లొంగదీశాడు. నాటికలో మానవుడిలా అన్యాయం జరిగిన ప్రతి వ్యక్తి ఎదురు తిరిగి పై అధికారులను ప్రశ్నించాలని శ్రీ శ్రీ ఆశించాడు.

మృత్యు లోకంలో న్యాయమూర్తి వలె లోకంలోని న్యాయమూర్తులు అంతా అన్యాయం జరిగిన వారి పట్ల నిలబడి, న్యాయం చేయాలని శ్రీ శ్రీ ఆశించాడు. కేవలం పై అధికారుల ఆజ్ఞలకు తలవంచి నాటికలోని మృత్యు దూతల వలె కాక, సత్యాన్ని తెలుసుకొని పై అధికారుల దృష్టికి న్యాయాన్ని తీసుకురావాలని శ్రీ శ్రీ ఆశించాడు.

నరకలోకంలో కూడా లంచాలు ఉన్నాయనీ, న్యాయశాలల్లోని ఉద్యోగుల సైతం లంచాలు తీసుకొని న్యాయమూర్తులను తప్పుదారి పట్టిస్తున్నారనీ, అది తప్పు అనీ, న్యాయమూర్తులు ఈ నాటికలో ధర్మ దేవతలా న్యాయం వైపే నిలవాలని శ్రీ శ్రీ కోరాడు.

లోకంలో అన్యాయం లంచగొండితనం పోయి ధర్మం నిలవాలనీ, నిరపరాధులకు శిక్షలు పడరాదనీ, నిరపరాధులను న్యాయమూర్తులు అధికారులు ఆదుకోవాలనీ అధికారులు తమ తప్పులను సరిదిద్దుకోవాలని శ్రీ శ్రీ ఈ నాటిక ద్వారా సమాజంలో మార్పును ఆశించాడు.

ii ) ' ఆశ ఖరీదు అణా 'లో కృష్ణవేణి పాత్ర స్వభావాన్ని విశ్లేషించండి?

జ ) కృష్ణవేణి ఓ పెద్ద మెడలో పెరటి భాగం గదిలో తల్లి అన్నలతో కాపురం ఉంటుంది కృష్ణ బండికి ఓ నిరుద్యోగయిన అన్న పక్షవాతం వచ్చి మంచం ఎక్కిన తల్లి ఉన్నారు కృష్ణవేణి ఏదో ఉద్యోగం చేస్తోంది కృష్ణవేణికి మంచి తలకట్టు

మోకాళ్ళ దాకా వేలాడే జడ ఉన్నాయి కృష్ణవేణి తెల్లారి కట్టే లేచి వంట చేస్తుంది పగలల్ల ఆఫీసులో బండ పని ఇంటికి వచ్చాక మళ్ళీ వంట ఇదే ఆమె నిత్య కృత్యం.

కృష్ణవేణికి చల్లని ఈదురుగాలులో బయటకు నడిచి వెళ్లి హాయిగా రెండోవాట సినిమా చూసి, పాటలు పాడుకుంటూ తిరిగి ఇంటికి రావాలని కోరిక ఉంది. కృష్ణవేణి జంకు లేకుండా మాట్లాడుతుంది. కానీ ఆ ఈమెకు చావు భాజాలు అంటే భయం. ఎందుకో తెలియదు.కృష్ణవేణి ఆ మేడ చివరి గదిలోకి అద్దెకు వచ్చిన యువకుడిని గురించి అన్నను అడిగింది. ఈమె అన్న ఆమెపై చికాకు పడ్డాడు. ఆడపిల్ల కృష్ణవేణి సంపాదించి తేవడం నిరుద్యోగి అయిన ఈమె అన్నయ్యకు ఇష్టం లేదు. తనకు ఉద్యోగం దొరికితే కృష్ణవేణి ఉద్యోగం మాన్పిద్దామని కృష్ణవేణి అన్న అభిప్రాయం. కానీ కృష్ణవేణి డబ్బు మీద అన్నకు ప్రేమ. ఉద్యోగం మీద మాత్రం కసి. కృష్ణవేణి చేసే త్యాగం వల్ల ఎవరికి లాభం కలగడం లేదు.

కృష్ణవేణి తన స్నేహితురాలు ఇందరితో తనకు రాను రాను బ్రతుకంటే అసహ్యం వేస్తుందని, తన అన్నకు ఉద్యోగం రావడం లేదని, తన తల్లి పక్షవాతంతో మంచం ఎక్కిందని , తన బాధలు చెప్పుకోంది.

కృష్ణవేణి మొదట్లో మంచి నిబ్బరంగా ధైర్యంగా తిరిగేది. కృష్ణవేణికి ఆమె అన్న ప్రవర్తన అసహ్యం తెప్పించింది. కృష్ణవేణికి జీవితంపై విరక్తి పుట్టింది. కోపంతో తన అన్న తన పీక పిసికేస్తే ఎంతో హాయిగా ఉంటుంది కదా! అని అనుకుంది. ఇందిర అన్నను వెతకడానికి కృష్ణవేణి కూడా ఇందిరతో రోడ్డు పైకి వచ్చింది. చచ్చిపోవాలని బుద్ధి కృష్ణవేణికి పుట్టింది. తాత దగా పడ్డ చెల్లెలైన కృష్ణవేణికి అణ పెట్టి కాఫీ ఇప్పించాడు .చావడం మంచిది కాదని, కృష్ణవేణికి ధైర్యం చెప్పి, తాత ఈమెకు జీవితంపై ఆశ కలిగించాడు.

13 ) కింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.1×6=6

i ) శతక లక్షణాలు తెలిపి ఏదైనా ఒక భక్తి శతకాన్ని పరిచయం చేయండి

శతక లక్షణాలను తెలిపే వాటి స్వరూప స్వభావాలను వివరించినచో మూడు మార్కులు

ఏదైనా ఒక భక్తిశతకాన్ని అందులో ఉన్న భక్తి భావాన్ని వివరించినట్లయితే మూడు మార్కులు ఇవ్వవచ్చు. అక్షర దోషాలు లేని సమగ్రమైన ప్రశ్నకు పూర్తి మార్కులు ఇవ్వవచ్చు.

ii ) తెలుగు నవలా స్వరూప స్వభావాలు, వర్గీకరణను గూర్చి రాయండి?

తెలుగు నవల దాని స్వరూప స్వభావాలు వివరిస్తే 3 మార్కులు .

తెలుగు నవలలు వాటి వర్గీకరణను చర్చిస్తే 3 మార్కులు ఇవ్వవచ్చు.

అక్షర దోషాలు లేని సమగ్రమైన జవాబుకు పూర్తి మార్కులు.

14 ) కింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి 1×4=4

i ) పెద్దన గారి రచనా చాతుర్యాన్ని వివరించుము ?

పెద్దనగారి రచనలు , వారి శైలి వివరించిన 2 మార్కులు

చాతుర్య వైశిష్ట్యాన్ని వివరించిన 2 మార్కులు

ii ) శ్రీశ్రీ గారి రచన శైలి సమాజ చైతన్యానికి ఉపకరించిన విధము తెలుపుము ?

శ్రీ శ్రీ గారి రచనలు శైలి వివరించిన 2 మార్కులు

సమాజ చైతన్యానికి ఏ విధంగా దోహదపడ్డాయో వివరిస్తే 2 మార్కులు .

iii ) తిరుపతి వెంకట కవుల రచన శైలిని పేర్కొనండి?

తిరుపతి వెంకట కవుల గూర్చి వారి రచనలు గూర్చి తెలిపితే 2 మార్కులు

వారి రచనాశైలి గూర్చి విశ్లేషించిన 2 మార్కులు

అక్షర దోషాలు లేని సమగ్రమైన జవాబుకు పూర్తి మార్కులు.